# యేసు మానవునిగా జన్మించాడు

**1. క్రిస్మస్ యొక్క లోతైన అర్థాన్ని మరియు యేసు నరావతారమెత్తడంలోని అంతరార్థాన్ని కనుగొనండి :**

**ప్రార్థన :** ప్రియమైన యేసూ! నీవు సంపూర్ణ మానవునివి మరియు సంపూర్ణంగా దేవునివి అనే అద్భుతమైన సత్యాన్ని అర్థం చేసుకోవడానికి సహాయం చేయి. నీలో దైవత్వం మరియు మానవత్వం పూర్తిగా కలిసిపోయాయనీ తండ్రి మాకిచ్చిన గొప్ప బహుమానం నీవని ఇతరులకు వివరించడానికి నాకు సహాయం చేయి.

**నేపథ్యం :** యేసు ప్రభువు జన్మం గూర్చిన చారిత్రాత్మక వివరాలు మీకింకా తెలియనట్లయితే, దయచేసి లూకా సువార్త మరియు మత్తయి సువార్త 1 & 2 అధ్యాయాలు చదవండి. క్రిస్మస్ కొరకైన పిల్లల అధ్యయనంలో లూకా సువార్త 1 & 2 అధ్యాయాల ఆధారంగా ఒక నాటిక కూడ ఉంటుంది.



**యెషయా ప్రవచనం :** క్రీస్తుకు పూర్వం కొన్ని వందల సంవత్సరాల క్రితమే యెషయా ప్రవచించాడు. ఈ లోక రక్షకుడు ఏమని పిలువబడతాడని చెప్పబడిందో యెషయా 7:14లో చూడండి.

**జవాబు :** ఆయన "ఇమ్మానుయేలు" అని పిలువబడతాడు అంటే "దేవుడు మనకు తోడు" అని అర్థం.

**యేసుకు రెండు స్వభావాలున్నాయి.** దేవుని యొక్క దైవత్వం మరియు మనిషి యొక్క మానవత్వం, ఆయన అతి పరిశుద్ధుడు సర్వశక్తిమంతుడైన దేవునికి మరియు మానవళికి మధ్య వారధిగా ఉన్నాడు.

- యోహాను 1:1–3లో ఆయనలోని ఏ స్వభావం కనబడుతుంది?
- యేసు శాశ్వతమైన వాక్యమని యోహాను 1:1 చెప్తుంది. ఆయన ఏ రూపంలోకి మారాడని యోహాను 1:7 చెప్తుంది?
- యేసు మానవునిగా జన్మించక ముందు నుండి ఉన్నాడా? యోహాను 1:1–3.
- హెబ్రీ 2:14–15లో ఆయన రెండు స్వభావాలలో ఏ స్వభావం కనబడుతుంది?

మానవ స్వభావాన్ని మనతోపాటు పంచుకోవడం ద్వారా యేసు మనలను ఎవరి నుండి రక్షించాడు? హెబ్రీ 2:14–15.

(జవాబు : మానవ రూపం దాల్చడం ద్వారా క్రీస్తు మనలను అపవాది నుండి కాపాడాడు)

- యేసు మానవునిగా మారడంవల్ల మనంఏం కావడానికి సామర్థ్యమిస్తున్నాడో గలతీ 4:3–7లో చూడండి.

జవాబు : దేవుడు మానవునిగా పుట్టాడు గనుక, ఆయన మన స్థానంలో మరణించి మనలను దేవుని కుమారులుగానూ, తండ్రి ఆశీర్వాదాలకు తనతో సమాన వారసులనుగానూ చేశాడు.

**2. మీ జత పనివారితో కలిసి క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించండి.**

- కొంత మంది విశ్వాసులు క్రిస్మస్ సమయంలో స్నేహితుల ఇండ్ల ముందు నిలబడి పాటలు పాడడానికి ఇష్టపడవచ్చు.
- మరికొంత మంది రకరకాల ఫలహారాలను, భోజన పదార్థాలను లేదా ఇతర బహుమానాలను నిరుపేదలకు ఇవ్వడానికి ఇష్టపడవచ్చు.
- యేసు జన్మాన్ని పండుగగా జరుపుకోవడానికి ఇతర విశ్వాసులు, స్నేహితులు మరియు బంధువులతో కలిసి పార్టీ చేసుకోవచ్చు. విందు భోజనాలు ఆరగించవచ్చు.

**3. క్రిస్మస్ ఉత్సవానికి ఏర్పాట్లు చేసుకోండి. స్థానిక ఆచారాలకు సరిపోయే కార్యక్రమాలు ఎన్నుకొండి.**

తామేం తయారు చేసుకొంటే దానిని ప్రదర్శించమని పిల్లలను కోరండి.

**యేసు జన్మాన్ని గూర్చిన ప్రవచనాలు :** నీవు పేర్కొనగానే సంబంధిత ప్రవచనాన్ని చదవడానికి సహాయకులను సిద్ధపర్చుకోండి. యేసు పుట్టక ముందు ఎన్నో వందల ఏళ్ళ క్రితమే పాతనిబంధన ప్రవక్తలు యేసు జన్మాన్ని గూర్చి ప్రవచించారని వివరించండి. మానవాళికి వాగ్దానం చేయబడిన లోకరక్షకుడు ఏ విధంగా ఉంటాడని వారు ప్రవచించారంటే..........

- ఒక స్త్రీ సంతానమై ఉండి పాము (సాతాను) తలను చితకగొట్టేవాడై ఉంటాడు. ఆదికాండం 3:15.
- అబ్రాహాము సంతానమై అన్ని జనాంగాలను ఆశీర్వదించేవాడు. ఆదికాండం 12:1–3 మరియు 7 వచనాలు.
- యూదా గోత్రంలోని వాడు. ఆదికాండం 49:10
- మోషేతో పోల్చదగిన ప్రవక్త. అతని మాటలను అందరూ వింటారు. ద్వితియోపదేశకాండం 18:15.
- దావీదు సంతతికి చెందిన రాజు. ఆయన రాజ్యం శాశ్వత కాలం నిలుస్తుంది. యెషయా 9:6–7.
- బెత్లెహేములో జన్మిస్తాడు. మీకా 5:2.
- కన్య గర్భమందు జన్మిస్తాడు. “ఇమ్మానుయేలు” అని పిలువబడతాడు (యెషయా 7:14)


  మనం యేసును ఇమ్మానుయేలు అని ఎందుకంటామో మరియు ఆయనకున్న రెండు స్వభావాలేమిటో వివరించండి.

  జ్ఞానులు బాల యేసును దర్శించారు. మత్తయి 2.

- మత్తయి 2లోని కథను మీరుగానీ లేక మరొకరుగానీ చెప్పవచ్చు లేదా చదివి వినిపించవచ్చు.
- యేసు దేవునిచేత పంపబడిన ప్రత్యేకమైన రాజని జ్ఞానులు గుర్తించారని వివరించండి.
- యేసు జీవించి ఉండకూడదని ఏ దుష్ట రాజు అనుకున్నాడో అడగండి.
- ఈ రోజుల్లో కూడా రాజైన హేరోదు వంటి దుష్టులు దేవున్ని తిరస్కరించి ఆయన ప్రజలను బాధించడానికి ఏ విధంగా ప్రయత్నిస్తుంటారు?
- యేసు పశువుల తొట్టిలో పండుకొని ఉండడం గొఱ్ఱెల కాపరులు చూశారు. జ్ఞానులాయనను ఎక్కడ చూశారు? జవాబు : ఒక ఇంటిలో.
- జ్ఞానులెంత మందో బైబిల్ చెప్పలేదు కాని వారెన్ని బహుమానాలు తెచ్చారో అది చెప్తుంది. ఎన్ని?

నిబంధన మందసం పట్టబడిన కథను వివరించండి. (1 సమూయేలు 4–6 అధ్యాయాలు) మొదట నిబంధన మందసం అంటే ఏమిటో వివరించండి.

- యేసు పుట్టక ముందే ఆయన చేయబోయే రక్షణ కార్యంలోని వివిధ అంశాలను దేవుడు వివరించాడు. నిబంధన మందసం మానవుల మధ్య దేవుని సన్నిధిని సూచిస్తుంది. యేసు మానవునిగా జన్మించినప్పుడు దేవుడే శరీర రూపంతో మన మధ్యకు వచ్చాడు గనుక ఆ సాదృశ్యం అవసరత తీరిపోయింది దాని స్థానంలో ఆయన వచ్చాడు.
- నిబంధన మందసమనేది ఒక పెద్ద పెట్టె. దానిలో దేవుడే స్వయంగా పది ఆజ్ఞలు వ్రాసిన రెండు రాతి పలకలుంటాయి. దేవుడు ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధనకు ఆ ఆజ్ఞలే ఆధారం. యేసు కూడ పవిత్రమైన పెట్టెవలె దేవుని ఆజ్ఞలను తన హృదయంలో పదిల పర్చుకొన్నాడు. ఆయన తండ్రియైన దేవునికెప్పుడూ లోబడ్డాడు.
- మందసపు పెట్టె చెక్కతో చేయబడి బంగారపు పూత పూయబడి ఉంటుంది. యెహెజ్కేలు దేవుని మహిమను నిబంధన మందసానికి పైగా చూసినట్టు యెహెజ్కేలు 10:4లో వ్రాయబడి ఉంది. అంటే యోహాను మరియు ఇతర అపొస్తలులు యేసు ప్రభువు ద్వారా దేవుని మహిమ ప్రసరించుట అన్నమాట (యోహాను 1:14).



- బంగారంతో చేసిన రెండు కెరూబులు ఈ మందసపు మూతపై ఆ చివరన ఒకటి ఈ చివరన ఒకటి ఉండేవి వాటి రెక్కలు

విప్పినట్టుండి పెట్టె యొక్క మూతను కప్పివేస్తాయి. సర్వశక్తిమంతుడైన దేవుని సన్నిధిని వివరించే సందర్భాలలో అటువంటి కెరూబులను గూర్చి వర్ణించబడింది.

1 సమూయేలు 1–4లోని కథను కేవలం ముఖ్యంశాలు పేర్కొంటూ చెప్పండి.

- ఇశ్రాయేలు సైన్యం ఫిలిష్తీయులతో యుద్ధంచేస్తూ ఓడిపోతున్నప్పుడు పవిత్రమైన నిబంధన మందసాన్ని యుద్ధభూమికి తేవాలనుకొన్నారు. అప్పుడు దేవుడు తమ పక్షాన యుద్ధం చేస్తాడని వారనుకున్నారు.
- పవిత్రమైన నిబంధన మందసాన్ని ప్రత్యక్ష గుడారపు అతి పరిశుద్ధ స్థలంలో ఉంచాలని దేవుడు ఆజ్ఞాపించాడు. కేవలం ప్రధాన యాజకుడు మాత్రమే సంవత్సరానికి ఒకసారి దాన్ని సమీపించగలిగేవాడు.అది కూడా చేతిలో బలి రక్తంతో.
- ఇశ్రాయేలు దేవుడు యుద్ధభూమికే వచ్చాడని నమ్మిన ఫిలిష్తీయులు ఎంతో భయపడ్డారు. అయినా పోరాడి మందసాన్ని పట్టుకొన్నారు.
- ప్రధాన యాజకుడైన ఏలీ ఈ వార్తవిని భయంవల్ల కలిగిన అదురుతో వెనుకకుపడి మెడలు విరిగి మరణించాడు.
- ఫిలిష్తీయులు దేవుని మందసాన్ని తమ దేవతయైన దాగోనుగుడిలో దాగోను విగ్రహం ప్రక్కన ఉంచారు.
- మూడవ దినాన దాగోను విగ్రహం నేలమీద పడిపోయింది. చేప ఆకారంలో ఉండే వాడి తలతెగిపడిపోయింది. సరిగ్గా యేసు తాను మరణించిన మూడవ దినాన ఆది సర్పమైన సాతాను తలను చితకగొట్టి మరణాన్ని జయించి తిరిగి లేచినట్టుగా.
- యోనా ప్రవక్తను మింగి మూడవ దినాన ప్రాణాలతో ఉన్న అతన్ని ఒడ్డున ఉమ్మేసిన పెద్ద చేపను దాగోను మనకు జ్ఞాపకం చేస్తుంది.
- ఫిలిష్తీయుల శరీరాలలో గడ్డలుపుట్టి వారిని బాధించినప్పుడు వారు మందసాన్ని ఒక బండిపై ఉంచి దానికి ఎద్దులు కట్టి వదిలేశారు. ఇశ్రాయేలు దేవుడు ఆ బండిని వారి దేశానికి తీసుకొని వెళ్తాడేమో చూద్దాం అనుకున్నారు.
- మందసపు పెట్టె బంగారు రెక్కలు మెరుస్తుండగా తిరిగి ఇశ్రాయేలు దేశంలోకి ప్రవేశించడం చూసిన కొంత మంది ఎంతో సంబరపడ్డారు. మరణాన్ని జయించి తిరిగి లేచిన యేసును చూసిన శిష్యులు కూడ అలాగే సంతోషపడ్డారు.

యోహాను 1:14ను కంఠస్థం చేయండి.

ఇద్దరు ముగ్గురు కలిసి ప్రార్థించండి. కార్యక్రమాలకు ప్రణాళిక తయారు చేసుకొండి. “ఇమ్మానుయేలు” అంటే “దేవుడు మనకు తోడు” అనే పేరుగల క్రీస్తును విశ్వాసంతో చూడడానికి సహాయం చేయమని దేవున్ని కోరండి. ఆయనతో మన సంబంధం దినదినం మరింత బలపడేలా చేయమని అడగండి. ఒకరికొరకుఒకరు ప్రార్థించండి.

**ప్రభురాత్రి భోజనం పరిచయం చేయడానికి :** యోహాను 1 :1–3 మరియు 7 వచనాలు చదవండి.

- యేసు దేవుని యొక్క సజీవ వాక్యమని వివరించండి. ఆయన శరీర రూపం దాల్చి అదృశ్యుడైన దేవుని యొక్క దృశ్యరూపంగా వచ్చాడు. (కొలస్సి 1:15–17; యోహాను 1:14).
- ఈ అద్భుతమైన అవతారం గూర్చి ప్రభురాత్రి భోజనం చక్కగా వివరిస్తుంది. యేసు మానవ శరీరం దాల్చాడని మనం తినే రొట్టె చెప్తుంది. మానవులందరి పాపాలను తొలగించడానికి యేసు తన మానవ శరీరం యొక్క రక్తాన్ని కార్చాడు. 1 తిమోతి 2:6, 7 మరియు 1 యోహాను 2:2 చదవండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net